ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.10.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశం సముద్ర రంగం లో శరవేగంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు.

2. పెట్టుబడులను ఆకర్షించడం , విస్తృత పరిశ్రమ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వాణిజ్య బొగ్గు గనుల వేలం ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు.

3. ఎన్నికలకు సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేసి, ఫిర్యాదులను పరిష్కరించే లక్ష్యంతో ఎన్నికల సంఘం జాతీయ ఓటరు హెల్ప్ లైన్ ను ప్రారంభించింది.

4. భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు టి-20 క్రికెట్ సిరీస్ లో భాగంగా ఈరోజు జరగాల్సిన మొదటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది.

**PM-MARITIME WEEK**

భారతదేశ సముద్ర రంగం శరవేగంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ సాయంత్రం ముంబైలోని NESCO ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇండియా మారిటైమ్ వీక్ 2025 కింద నిర్వహించిన మారిటైమ్ లీడర్స్ సదస్సులో నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ... గత దశాబ్దంలో సముద్ర రంగం గణనీయంగా రూపాంతరం చెందిందని, వాణిజ్యం, ఓడరేవు మౌలిక సదుపాయాలను పెంచుతోందని అన్నారు. నేడు , భారతదేశ ఓడరేవులు

అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యంత సమర్థవంతమైనవిగా పరిగణించబడుతున్నాయని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి మారిటైమ్ వీక్**

నౌకా నిర్మాణంలో కొత్త శిఖరాలను చేరుకోవడానికి భారత్ ప్రయత్నాలను వేగవంతం చేస్తోందని ప్రధానమంత్రి అన్నారు. భారతదేశ నౌకానిర్మాణ రంగాన్ని విస్తరించడానికి ఇది సరైన సమయమని ఆయన అన్నారు. శతాబ్దాల నాటి షిప్పింగ్ చట్టాలను ప్రభుత్వం 21వ శతాబ్దానికి అనువైన ఆధునిక, భవిష్యత్ చట్టాలతో భర్తీ చేసిందని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి షిప్పింగ్ లా**

**NSD**

**REDDY COAL AUCTIONS**

14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలాన్ని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి. కిషన్ రెడ్డి ఈరోజు న్యూఢిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిషన్ రెడ్డి... వ్యాపారాన్ని సులభతరం చేయడం , విభిన్న పెట్టుబడులను ఆకర్షించడం , విస్తృత పరిశ్రమ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ వేలం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. బొగ్గు , గనుల మంత్రిత్వ శాఖ మొదటిసారిగా వేలంలో భూగర్భం లో అత్యంత లోతులో బొగ్గు నిల్వలను వెలికితీసేందుకు నిబంధనలను ప్రవేశపెడుతోందని తెలిపారు. గని నుండి మార్కెట్‌కు బొగ్గు సరఫరాను ట్రాక్ చేయడానికి సులభమైన ఇంటర్‌ఫేస్‌ను అందించే కోయ్లా శక్తి డాష్‌బోర్డ్ ను కూడా మంత్రి ప్రారంభించారు. బొగ్గు కంపెనీలు, ఓడరేవులు, రైల్వేలు, వినియోగదారుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం దీని లక్ష్యం.

**NSD**

**JAISHANKAR-EU TRADE**

అంతర్జాతీయ వాణిజ్యంపై యూరోపియన్ పార్లమెంట్ కమిటీ ప్రతినిధి బృందం ఈరోజు న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్‌ను కలిసింది. భారత్ , యూరోపియన్

యూనియన్ల మధ్య సహకారాన్ని మరింత పెంచుకోవడంపై చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలదని , ప్రజాస్వామ్య శక్తులను బలోపేతం చేయగలదని అన్నారు.

NSD

**EC-HELPLINE**

ఎన్నికలకు సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేసి, ఫిర్యాదులను పరిష్కరించే లక్ష్యంతో ఎన్నికల సంఘం జాతీయ ఓటరు హెల్ప్ లైన్ ను - 36 రాష్ట్ర, జిల్లా స్థాయి హెల్ప్ లైన్ లను ప్రారంభించింది. జాతీయ కాంటాక్ట్ సెంటర్ అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకు అనుసంధానంగా పని చేస్తుంది. ఇది ప్రతిరోజు ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు టోల్-ఫ్రీ నంబర్ 1800-11-1950 ద్వారా పని చేస్తుంది. ఎన్నికల కమిషన్ ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం, జిల్లాకు తన స్వంత రాష్ట్ర కాంటాక్ట్ సెంటర్ , జిల్లా కాంటాక్ట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేసింది. ఈ కేంద్రాలు ఏడాది పొడవునా అన్ని పని దినాలలో పని చేస్తాయి.

NSD

**EVE.BIHAR CAMPAIGN RAHUL**

కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు బీహార్‌లోని ముజఫర్‌పూర్ లో మహాఘట్‌బంధన్ కూటమి తరుపున ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముజఫర్‌పూర్, సక్రాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ... భారతీయ జనతా పార్టీ నితీష్ కుమార్ ను అడ్డంపెట్టుకుంటూ ప్రభుత్వాన్ని నడుపుతోందని ఆరోపించారు. సామాజిక న్యాయం పట్ల బిజెపికి ఎటువంటి శ్రద్ధ లేదని , అందుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ కుల గణనను వ్యతిరేకించారని అన్నారు. బీహార్‌లో పరిశ్రమలను స్థాపించడమే మహాఘట్‌బంధన్ కూటమి లక్ష్యమని, అధికారంలోకి వస్తే ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. నోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను విధానం ద్వారా NDA ప్రభుత్వం - చిన్న వ్యాపారులకు అన్యాయం చేస్తోందని కూడా ఆయన ఆరోపించారు.

**NSD**

**ముఖ్యమంత్రి సమీక్ష**

మొంథా తుపాన్ ప్రభావంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొంథా తుపాను ప్రభావం ఉమ్మడి ఖమ్మం , ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో అధికంగా ఉండడం.. హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు , సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్ , ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని.. జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని , నీటి పారుదల శాఖ అధికారులు , సిబ్బంది రిజర్వాయర్లు , చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ , హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ప్రెస్ నోట్

**WEATHER:**

మొంథా తీవ్ర తుఫాను ఆంధ్రప్రదేశ్ లోని యానాం, మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడ దక్షిణాన నర్సాపూర్ సమీపంలో తీరం దాటింది. దీని ప్రభావంతో తెలంగాణ లోని, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో అత్యంత భారీ నుంచి కుంభవృష్టి కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల,

రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొమురమ్ భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలియజేసింది. ఆ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది.

**PN**

**REV EVE CRICKET-RAIN**

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు టి-20 పురుషుల క్రికెట్‌లో భాగంగా ఈరోజు జరగాల్సిన మొదటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ముందుగా ఆస్ట్రేలియా టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్ చేపట్టిన భారత్ 9.4 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది. కాన్‌బెర్రా లోని మనుకా ఓవల్‌లో వర్షం - ఆటకు అంతరాయం కలిగించించడంతో మ్యాచ్‌ను 18 ఓవర్లకు తగ్గించారు. అయినప్పటికి వర్షం తగ్గకపోవడంతో ఎంపైర్లు మ్యాచ్ ను రద్దు చేశారు.

**NSD**

**NADDA- WORLD STROKE DAY**

ఈరోజు ప్రపంచ స్ట్రోక్ దినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా మాట్లాడుతూ ... స్ట్రోక్ నివారణ , ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈరోజు ఒక అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. స్ట్రోక్‌లు అకస్మాత్తుగా సంభవించవచ్చు . కానీ సరైన ఆరోగ్యకరమైన పద్ధతులను అవలంభించడం ద్వారా చాలా వరకు స్ట్రోక్ లను నివారించవచ్చని సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నా రు. సరిగ్గా తినడం , చురుకుగా ఉండటం , ఒత్తిడిని తగ్గించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన అన్నారు.

**NSD**

**GAURAV EP-I 29.10.2025**

**PM-MARITIME WEEK**

Prime Minister Narendra Modi today said, Maritime sector is driving India's growth. He said, over the last decade, the sector has transformed significantly, boosting trade and port infrastructure. Mr Modi was addressing the Maritime Leaders Conclave organized under the India Maritime Week 2025 at the NESCO Exhibition Centre in Mumbai this evening. He said, India's maritime sector is advancing with great speed and energy. The Prime Minister said, today, India's ports are counted among most efficient in developing world. He said, in many aspects, they are performing even better than those in the developed world.

Mr Modi highlighted that amid global tensions, trade disruptions and shifting supply chains, India stands as a symbol of strategic autonomy, peace and inclusive growth. He emphasized that, when the global seas are rough, the world looks for a steady lighthouse. He said, India is well poised to play that role with strength and stability. The Prime Minister said, India is accelerating efforts to reach new heights in shipbuilding. He said, they have now granted large ships the status of infrastructure assets. He added that this is the right time to work and expand in India's shipping sector. The Prime Minister said, the government has replaced over a century-old colonial shipping laws with modern, futuristic laws suited for the 21st century.

**SWATI/NET/1746 HRS**

**GAURAV EP-I 29.10.2025**

**REDDY COAL AUCTIONS**

Coal and Mines Minister G. Kishan Reddy today virtually launched the 14th tranche of commercial coal mine auctions in New Delhi. Speaking on the occasion, Mr Reddy emphasized that the auction is aimed to promote ease of doing business, attract diverse investments, and encourage wider industry participation. The Minister added that for the first time the Coal and Mines Ministry is introducing provisions for Underground Coal Gasification (UCG) within the auction framework. He added that this will help in enabling the extraction of deep-seated unmineable reserves. The Minister also launched the Koyla Shakti Dashboard which provides an easy interface to track the coal supply chain from mine to market. It is aimed to improve coordination among coal companies, ports, railways, and end users through real-time data sharing. During the event, the Coal Land Acquisition Management, and Payment Portal-CLAMP was also launched to

digitise the land acquisition, compensation, and rehabilitation processes across coal public sector units. The 14th round of auction will offer a fresh set of fully explored and partially explored coal blocks for auction, inviting participation from experienced miners, new entrants, and technology-driven enterprises alike.

**<><>ISHANI/1720HRS**

**GAURAV EP-I 29.10.2025**

**EC-HELPLINE**

The Election Commission has activated the National Voter Helpline and all 36 State and District-level helplines with an aim to address all queries and grievances of citizens. The National Contact Centre will serve as the central helpline for all States and Union Territories. It operates daily from 8:00 AM to 8:00 PM through toll-free number 1800-11-1950. Calls are handled by trained executives who assist citizens and other stakeholders with electoral services and queries. The Election Commission has issued instructions to each State and UT and District to set up its own State Contact Centre and District Contact Centre respectively, to ensure timely and localized responses. These centres operate during office hours on all working days throughout the year, providing assistance in the regional languages of the State and UT. All complaints and queries are recorded and tracked through the National Grievance Service Portal. The Commission has also launched 'Book-a-Call with BLO' facility using which citizens can directly contact their respective Booth Level Officer (BLO) through the feature available on the ECINET platform. Citizens can also connect with Election Officials using the ECINet App. ECI has directed all CEOs, DEOs, EROs to regularly monitor the progress and ensure speedy disposal of the requests of the users within 48 hours.

These facilities are in addition to the existing mechanisms for addressing election related grievances. Citizens can also send email to complaints@eci.gov.in. The Election Commission has encouraged all voters to use the 'Book-a-Call with BLO' and the dedicated Voter Helpline Number - 1950 facilities for all election-related information, feedback, suggestions, and complaints for prompt and transparent resolution of their concerns.

**<><>ANUPAM/1720 HRS**

**MN :: KAVITA EP-I 29.10.2025**

**EVE.BIHAR CAMPAIGN RAHUL**

Senior Congress leader and Leader of the Opposition in the Lok Sabha, Rahul Gandhi, launched his election campaign for the Mahagathbandhan today from Muzaffarpur in Bihar. Addressing a public rally in Sakra in Muzaffarpur, Rahul Gandhi alleged that the BJP is using Nitish Kumar's face and running the government through remote control. He accused the BJP of having no concern for social justice, saying that this was why Prime Minister Narendra Modi opposed the caste census. Rahul Gandhi stated that the Mahagathbandhan, aims to establish industries in Bihar and, if voted to power, will create employment opportunities for the people of the state. He further accused the NDA government of harming small traders through demonetization and a flawed Goods and Services Tax (GST) policy.

**<>DHARMENDRA/PATNA / MAIL/ 1441HRS**

**GAURAV EP-I 29.10.2025**

**JAISHANKAR-EU TRADE**

A delegation of European Parliament's Committee on International Trade today met External Affairs Minister Dr S Jaishankar in New Delhi. In a social media post, Dr Jaishankar said, they discussed how India and the European Union can maximize convergences and deepen cooperation. He said, this can stabilize the global economy and strengthen democratic forces. The External Affairs Minister said, the early conclusion of the India-European Union Free Trade Agreement can make a big difference to these objectives.

**<><>ANUPAM/1715 HRS**

**GAURAV EP-II 29.10.2025**

**REV EVE CRICKET-RAIN**

In Men's Cricket, India was cruising at 97 for 1 in 9.4 overs against Australia in the first T20 International of the five-match series when rain interrupted play at Manuka Oval in Canberra. The match had already been reduced to 18 overs per side due to earlier rain delays. Australian skipper Mitchell Marsh won the toss and opted to field. Led by Suryakumar Yadav, the Men in Blue made a confident start as they looked to bounce back after a 1-2 defeat in the recent ODI series against Australia. The two teams last met in the T20 format during the Super 8 stage of the 2024 T20 World Cup, where India emerged victorious. **SWATI/NET/1549 HRS**